క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
Happy 75th Independence Day
తెలంగాణ జిల్లాలు
శనివారం 9 -8-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# TVVPను త్వరలో సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ గా అప్ గ్రేడ్ చేస్తాం .

టీచింగ్ ఆసుపత్రులలో పని చేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్స్ లను ప్రొఫెసర్స్ గా పదోన్నతులు కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం .

ఎద్దఎత్తున ప్రొఫెసర్స్ లకు పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ల సంఘం ప్రతినిధులు .

తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1690 డాక్టర్ పోస్టుల భర్తీ చేసేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గ్రీన్ సిగ్నల్.

2లో

# రక్షణ బంధం..రక్షాబంధన్

- అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకం
- రాఖీ అనగా రక్షణ బంధం అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ.



ప్రత్యేక కథనం



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

రక్షాబంధన్ ప్రాముఖ్యత..!!

రాఖీ పౌర్ణమి, దీనినే రక్షా బంధన్ అని కూడా అంటారు, ఇది సోదరుడు, సోదరి మధ్య గల అనుబంధాన్ని సూచించే ఒక పండుగ. ఈ రోజున, సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, అతని ఆయురారోగ్యాలను, సుఖశాంతులను కోరుకుంటుంది. బదులుగా, సోదరుడు తన సోదరిని జీవితాంతం రక్షిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ పండుగ తోబుట్టువుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీక. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి, అతని ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటుంది.

మిగతా 2లో

# బీసీల నోటి కాడి బుక్కను కొట్టొద్దు : మంత్రి పొన్నం ప్రభాకర్

- మతం పేరుతో రిజర్వేషన్లను అడ్డుకోవద్దని అన్ని రాకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసిన మంత్రి
- ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ప్రారంభించిన బలహీన వర్గాల మంత్రి.
- భారత దేశం పుష్పగుచ్ఛం లాంటిది, నేటికి 40 బీసీ కులాల జాడలేదు ఎ కమీషన్ చైర్మన్ టి. నిరంజన్
- బీసీ బిడ్డగా ప్రధాని రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి: ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

2లో



# TVVPను త్వరలో సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ గా అప్ గ్రేడ్ చేస్తాం .

డాక్టర్ల సంఘం ప్రతినిధులతో శుక్రవారం ,సంగారెడ్డి లోని తన నివాసం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశమయ్యారు. ఈ సమవేశం లో తెలంగాణ వైద్య విధాన పరిషత్ (%ఒఎవూ%) ను డెరెక్టర్ సెకండరీ హెల్త్ గా త్వరలో అప్ గ్రేడ్ చేస్తామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా. వైద్య విధాన పరిషత్ ను డైరెక్టర్ సెకండరీ హెల్త్ గా అప్ గ్రేడ్ చేయడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దోహద పడుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీ లలో సేవలు అందిస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్స్ లను ప్రొఫెసర్స్ గా పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని డాక్టర్లు అంతా హర్షం వ్యక్తం చేశారని మంత్రికి అసోసిషన్ ప్రతినిధులు వెల్లడించారు . ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు . తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (%జూూా% ) 1690 డాక్టర్ పోస్టుల భర్తీ చేసేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు. డాక్టర్ల పోస్టుల భర్తీకీ తెలంగాణ మెడికల్ బోర్డు త్వరగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి దామోదర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

# రక్షణ బంధం..'రక్షాబంధన్'

### సుదూర ప్రాంతాల సోదరి ప్రేమ అన్న ముంగిట్లో..



రక్షాబంధన్ వచ్చిందంటే చాలు సుదూర ప్రాంతాల్లో ఉన్న సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకోవాలని వేకువ జామున్నే లేసి ప్రయాణం అవుతుంది, సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టే ముందు, మొదట తులసి మొక్కకు రాఖీని, ప్రకృతి రక్షణ కోరుతూ రాఖీని రావి చెట్టుకు కడతారు. ప్రతిగా సోదరుడు తన సోదరికి బహుమతిగా ఇచ్చి ఆమెను జాగ్రత్తగా చూసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తాడు.

### గ్రామాల్లో రాఖీ వేడుకలు..

గోదావరి పరిసర ప్రాంతాల్లోని అన్ని గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సోదరీమణులు తమ సోదరుడి ఇంటికి రెండు రోజుల ముందుగానే చేరుకున్నారు. మండలంలోని అంబట్ పల్లి సూరారం గ్రామాల్లో సోదరీమణుల కోసం షాపు యజమానులు ప్రత్యేకంగా రాఖీ కోర్లు ఏర్పాటు చేసి ఆడపడుచులకు స్వాగతం పలుకుతున్నారు.

### రాఖీ పర్వదినాన ప్రత్యేక పూజలు..

రాఖీ పర్వదినం సందర్భంగా అంబటిపల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే గంగ స్థానాలు ఆచరించినన భక్తులు అమరేశ్వర స్వామికి అభిషేక కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారి స్వగృహాలకు చేరుకున్న ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకొని రోజంతా ఆనందోత్సంగా గడిపారు.

# బీసీల నోటి కాడి బుక్కను కొట్టొద్దు : మంత్రి పొన్నం ప్రభాకర్




**గండిపేట్: ( క్రైమ్ మిర్రర్ ):** బీసీలకు 42 శాతం రిజర్వేన్లు తీర్మాణం చేశాం. అందులో మత పరమైన రిజర్వేషకు స్థానం లేదని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ, రవాణ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. బీసీల నోటి కాడి బుక్కలా రిజర్వేషన్ ఫలాలను కొట్టేయవద్దని ఆయన రాజకీయ పార్టీలను కోరాడు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్ ను మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్యలతో కలసి ప్రారంభించారు. అనంతరం న్యూ అకాడమిక్ బ్లాక్ లో సెమినార్ హాల్ ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయం బిసి బోధన, బోధనేతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ 42 శాతం బీసీలు ఒక్క గొంతుక కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అరవై సంవత్సరాలుగా బీసీ సెల్ లేకపోవడం బాధకరమన్నారు. సుప్రీమ్ కోర్టు మార్గదర్శకాల మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరిన గత పాలకులు అడ్డు కాలు చేశారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, 4 ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపిందన్నారు. మతం పేరుతో రిజర్వేషన్లను అడ్డుకోవద్దని అన్ని రాకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. బిసి విభాగం ద్వారా హక్కులను కాపాడుకోవడంతో పాటు విద్య, ఉపాధి, ఉద్యోగం, ఎంచుకున్న అవకాశాల కల్పనకు కృషి జరుగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చేది వ్యవసాయానికని, వ్యవసాయ విశ్వవిద్యాలయ భద్రతకు తమ ప్రభుత్వం అంతే ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు. సిడ్నీ విశ్వవిద్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్న ఒప్పంద ప్రక్రియకు ప్రభుత్వ పరంగా సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు. ఉపకులపతి అల్దాస్ జానయ్య నేతృత్వంలో ప్రవేశపెట్టిన నూతన కోర్సులకు సంబంధించి విదేశీ విద్యను అభ్యశించేందుకు విదేశాలకు వెళ్లే యూజీ, పీజీ విద్యార్థులకు 10 మంది చొప్పున ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయుతనిచ్చే అంశాన్ని త్వరిగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో అన్ని వ్యవసాయ కళాశాలల వద్ద విద్యార్థులు, సిబ్బందికి రవాణ సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఆయా సమయాల్లో అందుబాటులో తిరిగే విధంగా చర్యలు తీయంటామన్నారు. ఆలోచన కుందేలులా ఉంటుందని.. ఆచరణ తాబేలు వంటిదంటూ ప్రభుత్వం శాఖ పరంగా తీసుకునే నిర్ణయాలకు కొంత సమయం పడుతుందని, ఇచ్చిన హామీలు తప్పక నేరవేర్చుతామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇక పై రెట్టింపు ఉత్సాహంతో ముందు వెళ్లాలని వర్సిటీ బిసి అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు సూచించారు. శాస్త్రీయమై విత్తనాభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. తాను ప్రారంభించిన వర్సిటీ బిసి విభాగ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తన నిధుల నుంచి రూ 10 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి సభా ముఖంగా వెల్లడించారు. భారత దేశం పుష్పగుచ్ఛం లాంటిది: బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ భారత దేశం రంగు, రంగుల పూలతో కూడిన పుష్పగుచ్ఛం లాంటిదని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. అదే మాదిరి కుల, మత, వర్గాలు, ప్రాతీయత మన దేశంతో ముడిపడి ఉన్నాయని గుర్తు చేశారు. దేశంలో జనాభ పరంగా అత్యధిక శాతం ఉన్నది బీసీలు అని ఆయన చెప్పారు. జాతీయ బీసీ కమీషన్ గుర్తించి 130 కులాలలో ఇప్పటికి 40 కులాల జాడలేదని ఆవేధన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యోగుల రిజర్వేషన్ల కోసం వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వివరాలు కోరినా అధికారులు ఇవ్వకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల అమలు - చేసినా, బీసీ రిజర్వేషన్ల అమలుకు అప్పట్లో ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో తెలియడం లేదన్నారు. జాతీయ బీసీ కమీషన్ నివేధించన మేర మిగిలిన 40 కులాలను గుర్తించేందుకు పూరిస్థాయిలో కృషి %-%చేస్తున్నట్లు చేస్తున్నట్లున ఆయన చెప్పారు. బీసీలు తమ హక్కుగా పొందాల్సిన వివిధ అంశాల పై ఈనెల 20వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ కమీషన్ చైర్మన్ తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని బీసీ ఉద్యోగుల పదోన్నతుల విషయంలో న్యాయమైన, అవసరమైన మేర బీసీ కమీషన్ సహకారం ఉంటుందని జి. నిరంజన్ హామీ ఇచ్చారు.

### బీసీ బిడ్డగా ప్రధాని రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి: ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెబినేట్ తీర్మాణించిన బిల్లుకు ఒక బీసీ బిడ్డగా ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వ ఆమోదం తెలపాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కోరారు. పట్టుదల గల నాయకుడిగా ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. గతంలో ఎన్నడులేని విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బీసీ బిడ్డను ఉప కులపతిని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఒక బీసీగా ఈ ప్రాంతలోనే పుట్టిన తనను బీసీలంతా కలసి నాలుగు సార్లు శాసన సభ్యుడిగా ఎన్నుకున్నారని చెప్పారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం సాధనలకు ఐఖ్యమత్యం ముఖ్యమని గుర్తు చేశారు. ఇరవై ఏళ్లలో ఇక్కడ పని చేసిన విసిల పై అనేక ఫిర్యాదు తనకు అందినా, జానయ్య ఉప కులపతిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటికి ఒక్క ఫిర్యాదు లేదంటే రాజ్యాంగాన్ని అనుసరించి ఆయన కొనసాగిస్తున్న పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ గోవర్ధన్, ప్రొఫెసర్ డాక్టర్ సుజాత బీసీలుగా తాము పడ్డ ఇబ్బందులు, ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. బీసీ సెల్ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ దామోదరరాజు, బీసీ బోధనేతర సిబ్బంది నాయకుడు భిక్షపతి, ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని భావన, విద్యార్థి కవి రాజు పలు అంశాలను మంత్రి, బీసీ కమీషన్ చైర్మన్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకళ్లారు.



# చిట్యాల పలు పాఠశాలల్లో వరలక్ష్మీ వ్రతం, రక్ష బంధన్ వేడుకలు






**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం మరియు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు తమతోటి విద్యార్థులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వరలక్ష్మీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగలో అన్నాచెల్లెళ్ల గొప్ప బంధాన్ని పిల్లలకు తెలియజేశారు. అనంతరం శ్రావణమాసంలో వచ్చే శుక్లపక్షం ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ద్వారా ప్రకృతి లో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకొని ఆయు ఆరోగ్యాలు తో ఉంటామని, ధన ,కనక ,వస్తు లాభం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో విద్యార్థి దశలోనే మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిపే ఉద్దేశంతో వరలక్ష్మీ వ్రతాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. (ఆక్స్ఫర్డ్)లో రక్షాబంధన్ దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అలాగే శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రత పూజలను గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్, పాఠశాల సిబ్బంది ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, ఆసియా, సంపూర్ణ, డి స్వప్న, లింగస్వామి, పి స్వాతి, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి అధికారులు లోతట్టి ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు వర్షాల బారి నుండి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీ లలో వరద నీరు వచ్చి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ధరణి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ మొదలగు కాలనీ లలో పర్యటించి జిహెచ్ఎంసి సిబ్బందితో వరద నీరును తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్పొరేటర్ కాలనీ లలో పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారో లేదో అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో గృహిణులు వండిన అన్నం నాణ్యతను కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఖాజా, ఖలీమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు తొలగించడాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేని ఓట్లను కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ,తమ అధికారాన్ని ఉపయోగించి లక్షల ఓట్లు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పై పలు అనుమానాలు ఉన్నాయని,ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పనిచేసిన తేజస్వి యాదవ్ పేరు కూడా ఓట్ల లిస్ట్ లో లేకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమౌళి,చిర్రబోయిన గట్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.






# అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 08 (క్రైమ్ మిర్రర్) :** అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీత కి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో షిరిడి సాయి నగర్ వాగు సమస్య పరిష్కారం

**కోదాడ ఆగస్టు 08 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మున్సిపల్ పరిధిలోని స్థానిక శిరిడి సాయి నగర్ వెంట ప్రవహిస్తున్న వాగు లో గుర్రపు డెక్క మొలవటంతో అక్కడ ప్రజలకు వర్షం వచ్చినప్పుడు వాగు ఉధృతంగా ప్రవహించి గృహాలలోకి నీళ్లు వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలోఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ద్వారా సంబంధిత మున్సిపల్ అధికారులను పంపించి తమ్మర వాగులో ఉన్న గుర్రపు డెక్కలు తొలగించడం జరిగింది మున్సిపల్ కమిషనర్ రమాదేవి వాగు పనులను సిబ్బందితో చేపట్టారు అదేవిధంగా వార్డు ప్రజలు రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద వరద ముప్పు తప్పిందని వెంటనే స్పందించి వాగు సమస్యను పరిష్కరించినందుకు స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి కి ఎర్నేని వెంకటరత్నం బాబులకు కృతజ్ఞతలు తెలిపారు



## సౌమ్య విద్యామందిర్ లో రక్షాబంధన్, వృక్షాబంధన్ వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు సోదరభావంతో మెలగాలని ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ, వృక్షాబంధన్ ను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్ వీఎం) పాఠశాలలో వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలోని బాలికలు అందరూ నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష అంటూ బాలుర చేతికి రాఖీలు కట్టి, పరస్పరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయులకు రాఖీలు కడుతూ సోదర, సోదరీ భావాన్ని చాటుకున్నారు. అనంతరం వృక్షాబంధన్ లో భాగంగా పర్యావరణహితంగా తయారుచేసిన రాఖీలను పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు గానూ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వృక్షాలు, మొక్కలు మనకు అన్ని విధాలుగా జీవితాన్నిస్తున్నాయని, అవి లేకపోతే మానవులకు మనుగడ లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలకు రాఖీలు కట్టారు. మొక్కలను రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సాంప్రదాయాలను పాటించడంతో మానవత విలువలను పరిరక్షించుకోవచ్చన్నారు. చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజం పై అవగాహన కలిగి ఉండాలన్నారు మంచి చెడులో తెలుసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, బెల్లంకొండ రాజేశ్వరి, మునుకుంట్ల స్వాతి, సూరోజు హర్షిణి, మేడిపల్లి పాల్గుణ, విద్యార్థులు ఆనంది, జ్యోతి, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, దివ్యశ్రీ, వర్షిత, కార్తీక్ రిషాకుమారి, కావ్య, సహస్ర, హన్సిక, శృతి, శ్రీరామ్ పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిట్ విచారణకు హైదరాబాదు చేరుకున్న బండి సంజయ్ కి బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, గౌరీ శంకర్, సిద్దల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, మహేష్, గోవర్ధన్ రెడ్డి, సోమేశ్వర్, బిక్షపతి, గాజుల మధు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో చిరు వ్యాపారస్తులు బ్రతికే పరిస్థితి లేదు

- మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి అని చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ స్థాయి బాధ్యతలను కేటాయించి బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సారథ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము నేడు నిరుపేదలు బ్రతికే పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా చిరు వ్యాపారస్తుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారాలు కూడా దెబ్బతినడం.. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేస్తూ అభివృద్ధిని కేసీఆర్ ఏ విధంగా చేసి చూపించారో ఆ నాటి పరిపాలన గుర్తుకు తేవాలని, ప్రజలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి వేసారి పోయారని తిరిగి మళ్ళీ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, పగడాల శిరీష బాబురావు, మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్య నెలకొన్న ప్రాంతాలలో జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు




**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (క్రైమ్ మిర్రర్) :** వర్షాకాలం సందర్భంగా కాలనీలలో ఏ చిన్న సమస్య వచ్చిన జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని ఏ ఎస్ రాజు నగర్ కాలనీ లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భారీ వృక్షం నేలకొరిగిందని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కు తెలిసిన వెంటనే తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారితో క్రేన్ తెప్పించి దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్మెన్ కాలి, కాలనీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ, బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఆగస్ట్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆలయాన్ని దర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యహవచనం, అభిషేకాలు, హోమాలు, శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణా వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# ట్రినిటిలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల

**చౌటుప్పల్, ఆగస్టు 08, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న ట్రినిటి హైస్కూల్లో రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ట్రినిటి స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రాఖీ పండుగ సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రతీక అని, రక్షాబంధన్ పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. అన్న అంటే అమ్మలో మొదటి అక్షరం నాన్నలో చివరి అక్షరము కలిపితే అన్న అవుతుంది అన్న తమకు అమ్మ నాన్న వలె రక్షణగా ఉంటాడని అలాగే తమ అక్క చెల్లెలను ఆత్మీయంగా చూసుకుంటారని అన్నారు. ఈ రాఖీ పండుగ రోజున అక్క చెల్లెలు ఎక్కడ ఉన్నా తన సోదరుని ఇంటికి వచ్చి రాఖీ కడతారు అని అన్నారు. రాఖీ పౌర్ణమి అంటేనే అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటి స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# మా కుటుంబానికి ఏ హాని జరిగినా వారిదే బాధ్యత

కిట్స్ కాలేజీ చైర్మన్ నేలా సత్యనారాయణ

**కోదాడ ఆగస్టు 08 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : నాకు గాని నా కుటుంబానికి గాని ఏ హాని జరిగినా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులది బాధ్యత అని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులు నా వ్యాపార సంస్థలను, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించే విధంగా అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తూ నన్ను పలు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వారికి ఉన్న సమస్య ఏమిటో పరిష్కరించుకోమని పలుమార్లు అవకాశాలు ఇచ్చినా వారు సమాధానమివ్వకపోగా, తమకు అన్యాయం జరిగిందంటూ ప్రచారాలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. వారు పరిష్కార దిశగా రాకపోవడంతో తాను వారి ఇద్దరినీ గురు, శుక్రవారాలలో బహిరంగ చర్చకు రావాలని పత్రికా ముఖంగా కోరానన్నారు. రెండు రోజులలో ఇరువురు బహిరంగ చర్చకు రాకపోవడం విచారకరం. దీంతో వారికి నా వల్ల ఎలాంటి నష్టము, ఇబ్బంది కలగకున్నప్పటికీ నన్ను సమాజంలో దెబ్బతీసేందుకే అసత్య ప్రచారాలు, కుట్రలు చేస్తున్నారని భావిస్తున్నానన్నారు. వారి ఆగడాలకు పరాకాష్ట నాపై, నా కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి, హత్యా ప్రయత్నం చేయడమన్నారు. వారిరువురూ బహిరంగ చర్చకు రానందున భవిష్యత్తులో నాపై అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేయవద్దని, నా వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని, వారి వ్యవహార శైలి మార్చుకోవాలని కోరారు. భవిష్యత్తులో నాకు గాని, నా కుటుంబానికి గాని ఎలాంటి ఇబ్బందులు, హాని జరిగినా వారిరూవూరు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపా రు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

గుండాల ఎస్సై ఎం తేజంరెడ్డిలి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని గుండాల మండల ఎస్సై ఎం తేజంరెడ్డి యువతకు సూచించారు గంజాయి డ్రగ్స్ వంటి ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగి నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఒకలాగానే మిగిలిపోతుందని కొంతమంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతుందని ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నంత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుపై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలను మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురవుతున్నారు ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒకసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టూ ముడుతున్నాయని యువత గ్రహించాలని అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవించినట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చొరవ చూపిస్తుందని అన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లయితే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. గ్రామంలో జరగబోయే బోనాల జాతరను ఎలాంటి గొడవలు ఘర్షణ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో బోనాలు పండుగను జరుపుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఈ నరేష్, జి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మందమర్రి టౌన్ ఆగస్టు 8 క్రైమ్ మిర్రర్:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మంచిర్యాల్ జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో శనివారం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆదివాసీలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మందమర్రి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మద్ది రాంచందర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ విడుదల చేసి ఆదివాసీల హక్కులను కాపాడుకోవడానికి ఐక్యమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, నాయకులు గంట సత్యం, బైరినే లక్ష్మణ్, లౌడం రాజుకుమార్, మెషినేని అరుణకుమార్, పాలమాకుల భీంసేన్, పల్లె పృథ్వి రాజ్, పూజారి అరుణ్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లోని శాంతినగర్ ఫేస్%-%2 కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మణికొండలో గురువారం కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన కాలనీలలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇతిబాధలను తెలుసుకోవడానికి శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. తామంతా బాధితులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.నీట మునిగిన ఇళ్లను, రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు, పలు చోట్ల బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పోయారని, ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించాలన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఇట్టి వర్ష బాధితులకు 10 వేలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. బాధితులకు అండగా తమ పార్టీ శ్రేణులు నిలబడ తాయని ఆయన అన్నారు. స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన శివాలయంకు చెందిన ప్రహరీగోడ పడిపోవడం వలన ఇళ్ళు కూలడం, అదృష్ట వశాత్తూ ప్రాణనష్టం జరుగలేదు కానీ కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు అల్లాడు తున్నారని వారికి ప్రభుత్వం తరపున తగిన పారితోషికం ఇవ్వాలన్నారు. మిగిలిన ఆలయ ప్రహరీగోడ ఎప్పుడూ కూలుతుందో అని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పరిష్కార మార్గంగా మునిసిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్.ఎం.డీ.ఏ లేఔట్ ప్రకారం అలకాపూర్ లో గల ప్రతి రహదారి ప్రక్కన నీటి పారుదలకు గాను స్ట్రాం వాటర్ డ్రైన్ కాలువ కట్టడం కొన్ని చోట్ల కబ్జాకు గురి కావడం, డ్రైనేజ్ వ్యవస్థ ఏమో సరిగా లేనందువలన నీటి పారుదల సక్రమముగా లేక చాలా చోట్ల వర్షపు నీరు అపార్ట్మెంట్ల లోకి రావడం మూలాన ప్రజలు నానా ఇబ్బందుల పాలవడం జరిగినదని, అదే మాదిరి పందెం వాగు ప్రక్కన గల ఈ.వీ.వీ కాలనీ లోని అపార్ట్మెంట్ స్థానికులకు కలిగిన అసౌకర్యాలకు పూర్తి బాధ్యత స్థానిక మున్సిపాలిటీ అధికారులు మరియు గత కౌన్సిల్ ప్రజా పరిపాలన గావించిన ప్రతినిధులు అన్న విషయం జగమెరిగిన సత్యం అని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చింతించడం జరిగినది. ఇక ముందు ప్రజల సౌకర్యార్థం ప్రణాళికా బద్ధంగా పనులు చేపట్టాలని, బిన్నంగా నామ మాత్రంగా పనులు సాగితే పర్యవేక్షించే అధికారులపై చర్యలు తీసుకోవాలని మణికొండ మునిసిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నామని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్ట మీది నరేందర్, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, సంగం శ్రీకాంత్, మహమ్మద్ ఆరిఫ్, సుమనలిని, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మి వ్రతం





గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి వరలక్ష్మి వ్రతం మహిళలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులైన బ్రాహ్మణోత్తముడు మంత్రోత్సరణచే భక్తులకు భక్తి పరవశంతో ముగ్ధులైనారు. మహిళలు అమ్మవారి పారాయణం చేశారు. మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరిగింది. తదనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు కార్యక్రమం పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రీ స్వయం సేవ సంఘ్ ధర్మ జాగరణ ప్రముఖ్ లంగర్‌హౌస్‌నగర్ వెంకటేశ్వర్‌రెడ్డి అమ్మవారి ఆలయం సందర్భించి మహిళా మణులతో రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. భక్తులందరికి రాఖీలు కట్టి ధర్మరక్షణకై సందేశం అందించారు.

# మహిళలకు రాఖీ శుభాకాంక్షలు

**ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించండి : ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్**

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజానీకానికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్. రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మహిళలు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలంటూ అలాగే విలువైన వస్తువులు ఇంట్లో పెట్టకుండా తమ వెంట జాగ్రత్తగా తీసుకెళ్లే విధంగా చూసుకోవాలని, ఇంటి గేటు తాళాలు లోపల వైపు వేసుకొని మెయిన్ డోర్ తాలాన్ని డోర్ కర్టన్ తో కవర్ చేసి ఇంట్లో లైట్లు వెయ్యడమే కాకుండా ఇంటి ముందు బట్టలు ఉంచాలని, రాఖీ పండుగ నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లేవారు బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తమ వస్తువుల గురించి జాగ్రత్త ఊహించాలని లేనిచో జేబు దొంగలు బ్యాగులో ఉండే బంగారు ఆభరణాలను దొంగిలించే అవకాశం ఉంటుందని ఎల్లవేళలా బ్యాగును వారి చేతిలోనే పెట్టుకోవాలని, రద్దీగా ఉండే షాపుల దగ్గర రాఖీలు కొనేటప్పుడు తగు జాగ్రత్త వహించగలరు లేనిచో జేబు దొంగలు ఈ సెల్ ఫోన్ లను పర్సులను దొంగిలించే ఆస్కారం ఉంటుందని ఒకవేళ మీ ఫోన్ ఎవరైనా దొంగిలించినట్లయితే వెంటనే సిమ్ కార్డులను బ్లాక్ చేసుకోవాలని లేనిచో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులను ట్రాన్స్ఫర్ చేసుకునే అవకాశం ఉంటుందని అందుకోసం జాగ్రత్తలు పాటించి దొంగతనాల నివారణలో పోలీస్ వారికి సహకరించాలంటూ మీర్పేట్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపారు.

# కరాటే పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన జనరల్ మేనేజర్ దేవేందర్

మందమర్రి టౌన్ ఆగస్టు 08 క్రైమ్ మిర్రర్: ఆత్మ రక్షణ ఎంతో ముఖ్యమని మార్షల్ ఆర్ట్స్ అందరూ నేర్చుకోవాలని దానికి తల్లిదండ్రులు అందరు కూడా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని మందమర్రి జిఎం దేవేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 31 ఆదివారం రోజున మందమర్రి కమ్యూనిటీ హాల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్ష్ ల్యాండ్ పోటీలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు కరాటే పోటీల పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమ్యూటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి మీట్ట సూర్యనారాయణ, మంచిర్యాల జిల్లా కుంఫు అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి రవి రామ్మోహన్, ఆల్ స్టేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నుంచి సరీష్, ఉపాధ్యక్షులు అదేవిధంగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేద్దాం..

ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్, ఆగస్టు 08, (క్రైమ్ మిర్రర్):** చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ నెల 11న మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల స్థాయి చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ చిట్యాల లో నిర్వహించబడుతుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి అని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని అన్నారు. ఈ సన్నాహ సభకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## నాగార్జున పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు..

**నూతనకల్,(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారికి సోదర భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాఖీ పండుగ సోదర, సోదరీమణుల పండుగ అని, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక ఈ రాఖీ పండుగ అని తెలిపారు. రాఖీ పండగ సోదర భావంతో కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మొగుళ్ల వెంకటనారాయణ, మహమ్మద్ మతిన్, మొగుళ్ళ మధుసూదన్, రమేష్, వెంకట్, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని, స్వప్న, అనూష, శృతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్: బొబ్బిళ్ళ మురళి





**చౌటుప్పల్, ఆగస్టు 08, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మూడవ శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని దేవాలయ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతికి ప్రత్యేక పూజలు జరిపారు. వరలక్ష్మీవ్రతంలో భాగంగా సుమారు 400 మంది మహిళా భక్తులతో వ్రతాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ అర్చకులు సుధాకర్ శర్మ వ్రతకథను పఠించి వ్రతమహిమా విశేషాలను భక్తులకు వివరించారు. వ్రతంలో పాల్గొన్న ముత్తైదులందరికీ వ్రతానికి సంబంధించిన పూజాద్రవ్యాలన్నింటినీ గుర్రం విమల - వెంకటేశం దంపతులు సమకూర్చారు. అదేవిధంగా వ్రతంలో పాల్గొనే మహిళలకు, భక్తులకు వాటర్ బాటిల్ లను స్థానిక ట్రినిటి హైస్కూల్ యాజమాన్యం సమకూర్చింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... మహిళా భక్తులు వరలక్ష్మీవ్రత కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తమ సౌభాగ్యాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన ప్రతి మహిళ కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ ధర్మకర్తలు సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పుంటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మి, చింతల కర్ణ శ్రీ, ఉప్పల కుసుమ, వరలక్ష్మి వ్రత కార్యక్రమం సహకరించిన పూజా సామాగ్రి దాతలు గుర్రం విమల వెంకటేశం, మహిళా భక్తులకు వాటర్ బాటిల్స్ దాతలు ట్రినిటీ విద్యాలయాల యజమాన్యం కే వి బి కృష్ణారావు, ట్రినిటీ విద్యాలయాల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, మహిళా భక్తులు లత, దేవరపల్లి కర్ణ, నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, బద్దం స్వప్న, సాధన, సింగిరెడ్డి రజిత, విశ్వనాధుల ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, బడుగు గౌరీశ్వరి, వీరమల్ల అశ్విని, చెరుకు జయలలిత, దాచేపల్లి లక్ష్మి, జెల్ల సుజాత, మన్నే శివరాణి, పెద్ది స్వాతి, సోమవారం లక్ష్మి, వనపర్తి పావని, భక్తుల లావణ్య, బాలగోని ప్రగతి, రాజపేట శ్రీలత, గంజి అనసూయ, స్వాతి, దేవాలయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్, ఆగస్టు 08, (క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను చౌటుప్పల్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు, పార్టీకి సేవచేయడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. నా జన్మదినము సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, చౌటుప్పల పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు సుంకర జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాట వెంకటేశం, మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి, మండల కార్యనిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, పట్టణ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, మండల రైతు సెల్ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ, మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్, గ్రామ శాఖల అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, గుర్రం నరసింహ, అంతటి కిష్టయ్య, దోర్నాల నరేందర్, సంజయ్ బాబు, మునుగోడు టిడిపి మండల అధ్యక్షులు వీరమల్ల అశోక్ గౌడ్, బొడ్డుపల్లి సత్తయ్య, మునుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, మునుగోడు మండల కోశాధికారి పందుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డీజే సౌండ్ సిస్టం కు అనుమతి లేదు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండలంలో డీజే సౌండ్ బాక్స్ లకు అనుమతి లేదని ఎస్సై నాగరాజు అన్నారు. శుక్రవారం సౌండ్ సిస్టం నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సమయంలో ఎలాంటి డీజే సౌండ్ బాక్సులు పెట్టి ఎక్కువ శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని గణపతి నవరాత్రి ఉత్సవాలలో డీజే పెట్టకూడదని, అనుమతి లేకుండా డీజే సిస్టం నిర్వహించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాసరావు ఎదుట బైండోవర్ చేశారు.



## పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం

ఎర్రబోడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

గండిపేట్(క్రైం మిర్రర్): శేరిలింగంపల్లి ప్రాజెక్టు హైదర్‌గూడ సెక్టార్ ఎర్రబోడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపివో కె.కవిత, సూపర్‌వైజర్ శారదలు ఆపల్గొన్నారు. తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని సిడిపివో కవిత అన్నారు. తల్లిపాలు అమృతం లాంటివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన్నం చేయించారు. ఈ కార్యక్రమంలో హైదర్‌గూడ సెక్టర్ అంగన్‌వాడీ టీచర్స్ ఆర్.అనిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జంటజలాశయాలు వరద నీటిలో కళకళలాడుతున్నాయి. శుక్రవారం హిమాయత్‌సాగర్ చెరువును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు. కురుస్తున్న వర్షాలకు వరద నీరు సాగర్‌లో వచ్చి చేరుతుండడంతో గురువారం రాత్రి 10 గంటలకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ఒక గేటును ఒక అడుగు మేర తెరిచి వరద నీటిని దిగువ ప్రాంతానికి తరలించారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి హిమాయత్ సాగర్‌లోకి ఎక్కువగా వర్షం నీరు వస్తుండడంతో శుక్రవారం మొత్తం నాలుగు గేట్లను తెరిచి వరద నీటిని మూసీలోకి మళ్లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లవద్దు అన్నారు. చాలా కాలంగా శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఎవరు ఉండవద్దు అన్నారు. అవి ఏ క్షణమైనా కూలే ప్రమాదం ఉంటుందన్నారు. మున్సిపల్ అధికారులకు సమాచారం అందిస్తే వారు సురక్షిత ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం 1783.30 అడుగుల మేర నీటి మట్టం చేరిందన్నారు. హిమాయత్‌సాగర్ నీటి మట్టం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం 1763.15 అడుగులుగా నమోదై ఉందన్నారు. నాలుగు గేట్లను ఒక అడుగు మేర తెరిచినట్లు తెలిపారు. ఇన్‌ఫ్లో 1300 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 2070 క్యూసెక్కులుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల్ ఎమ్మార్వో, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ బిచ్చగాళ్ళు ఎవరో వాళ్లకే తెలుసు

షాద్ నగర్:: పలువురు కాంగ్రెస్ నేతలు రాజకీయ బిచ్చగాళ్లు అంటూ దిగజారుడు మాటలు మాట్లాడడం, వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం. ఎస్. నటరాజన్ కాంగ్రెస్ నాయకుల వ్యవహార తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. షాద్ నగర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై మేము వివరాలు చెప్తే, ఆ వివరాలపై మాట్లడకుండా, కాంగ్రెస్ అభివృద్ధి ఏమిటో చెప్పకుండా రాజకీయ బిచ్చగాళ్ళు అంటూ నోరు పారేసుకోవడం వాళ్లకే చెల్లిందని విమర్శించారు. 23 యేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధితో పనిచేశానని, ఎందరో ప్రముఖ నేతలతో కలిసి రాజకీయ కార్యక్రమాలను నిర్వహించామని, పార్టీలో క్రియాశీలకంగా పని చేసే సమయంలో ఇప్పుడు మాట్లాడుతున్న నేతలు ఎక్కడున్నారో కూడా తెలియదని ఎద్దేవ చేశారు. రాజకీయాలంటే హుందాతత్వం ఉండాలని, విమర్శ, ప్రతి విమర్శ సహజమైనప్పటికీ ప్రజలకు చేసిన సేవలపై వివరణలు ఇచ్చుకోవాలే తప్ప, ఇష్టానుసారంగా మాట్లాడుతూ, అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ ఉనికిని ప్రచారం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో, మాజీ సీఎం కేసీఆర్ సహాయంతో మన ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన విషయ%శ% ఇక్కడి ప్రజలందరికీ తెలుసని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పేది ఏమి లేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పకుండా అర్థరహిత మాటలు మాట్లాడడం తప్పా ఏమి ప్రయోజనం లేదని, నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి పై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారా? అని మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా సవాల్ విసిరారు. పట్టణంలో చాలామంది పేద ప్రజలు తమ నివాసాలకు అద్దెలు కూడా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, దమ్ము ధైర్యం ఉంటే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కట్టించిన ఇండ్లను పేద ప్రజలకు పెంచాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. అధికారులు లేకుండానే అభివృద్ధి పనుల వద్ద కాంగ్రెస్ నేతలు హల్చల్ చేయడం దేనికి నిదర్శనమని, నాణ్యత ప్రమాణాలు లోపిస్తే ఎవరు సమాధానం చెబుతారని వాపోయారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మినిమం 70 లక్షల నిధులతో వివిధ రకాల



అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హయాంలో జరిగాయని గుర్తు చేశారు. ఫరూఖ్ నగర్ 14 వ వార్డులో సుమారు రెండు కోట్ల నిధులతో సి.సి రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు వంటి అభివృద్ధి పనులు జరిగాయని, ఇవే కాకుండా ఇంటింటికి నల్లాలు బిగించే కార్యక్రమాలు సైతం పూర్తిచేశామనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గ్రహించాలని సూచించారు. గతంలో చేసిన పనుల వద్ద కూడా ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో ప్రచారాలు చేసుకుంటూ గొప్పలకు పోవడం సరికాదని, అధికారంలో ఉన్న మీరు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే సంపూర్ణంగా స్వాగతిస్తామే తప్ప, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకోమని హెచ్చరించారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్లు ఈగ వెంకట్రామిరెడ్డి, కానుగు అనంతయ్య లు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ హయాంలో అయినంత అభివృద్ధి ఎప్పుడుకూడా కాలేదని, ప్రతి చిన్న గల్లీలో సైతం సి.సి రోడ్లు వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని స్పష్టం చేశారు. గతంలో చేసిన పనులను సైతం మేమే చేశామని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ మైనార్టీ నేత మహమ్మద్ ఎజాజ్ అడ్డు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సొమ్మునే ప్రభుత్వాలు ప్రజలకు పంచుతాయనే విషయాన్ని నేతలు గ్రహించాలని, గతంలో, నేడు జరుగుతున్న అభివృద్ధి పనులపై నిజాలు మాట్లాడుకోవాలని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. అర్థం లేని విమర్శలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించడం రాజకీయ నాయకుడి లక్షణం కాదని అభిప్రాయపడ్డారు. షాద్ నగర్ లో జరిగిన అభివృద్ధి ప్రజల కండ్ల ముందు కనిపిస్తుందని, దీనిపై ప్రజలు ఏమనుకుంటున్నారో అందరికీ తెలుసని చెప్పారు. రాజకీయాలు హుందాగా చేయాలే తప్ప వ్యక్తిగత విమర్శలకు దిగుతూ, తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నించడం సరికాదని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్

షాద్ నగర్ : స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, నాయకత్వ లోపం వంటి కారణాలతో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ వైపు మలుపుతున్నారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన కొడిచెర్ల యాదయ్య , అప్పల యాదయ్య, కొడిచెర్ల వెంకటేష్, నీరటి యాదయ్య, ఏనుగొండ శేఖర్ లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే పార్టీ, నిత్యం తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అధికారాన్ని కోల్పోయినప్పటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, ఆయన లేని లోటు ప్రత్యక్షంగా కనిపిస్తుందని సామాన్య ప్రజలు సైతం చర్చించుకుంటున్నారని చెప్పారు. నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు గులాబీ పార్టీలో చేరడం సంతోషకరమని, ఖచ్చితంగా వాళ్ళ ఎదుగుదలకు



తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. గులాబీ పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలోనే మన ప్రాంతం అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, రైతుల సంక్షేమం ప్రగతి బాటలో కొనసాగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారని తెలిపారు. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని, మరో మారు అంజయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా చేసి షాద్ నగర్ గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నర్సప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, సత్యం, భూపాల్, శేఖర్, నాయకులు నటరాజ్, దేవేందర్ శంకర్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.